



# ఆశించింది ఆచరణలో..

"ప్రయాణం మధ్యలో అవసరమైతే తెచ్చి పెట్టమని ఒకళ్ళను బతిమాలుకోవాలి. ఆ అవస్థ నీకు కలగకుండా ఈ ఫ్లాస్కులో రెండు కప్పుల కాఫీ పోయించాను. మరచెంబు నిండా నీళ్ళు పట్టాను". కిటికీ కొంచి అని రెండూ భార్యకు అందిస్తూ చెప్పాడు రమణ.

"భలేవారే! ఆ మాత్రం నేను చూసుకో లేనా? ఎవరు తెచ్చి పెట్టాలా? నన్ను మరీ చిన్న పిల్లలా భావిస్తున్నట్టున్నారు." భర్త కంఠంపై గల ప్రేమానురాగాలకు మనసులో మురిసి పోయినా, పైకి మాత్రం చిరు కోపం కనబరుస్తూ అంది అలివేణి.

"మరో రెండు నెలల్లో తల్లిని కాబోతున్న నిన్ను, చిన్న పిల్లని ఎలా అనుకుంటాను?" కొంటెగా నవ్వాడు రమణ.

ఆమెకు ఎదురు సీటు మీద కూర్చుని వారిని గమనిస్తున్న వృద్ధ దంపతులు ఒకరి వంక ఒకరు అర్థవంతంగా చూసుకుని, ముసి ముసిగా నవ్వుకున్నారు.

"చాల్లెండి!" చిన్నగా, కసిరినట్టుగా అంది అలివేణి. సిగ్గుతో ఆమె బుగ్గలు ఎరుపెక్కాయి. తల వంచి కడుపు వేపు మురిపెంగా చూసుకుంది.

'సెలవు దొరికితేకాదా నన్ను దింపే వాణ్ణి. ఆఫీసర్ యముడు: ఆడిటర్ వేంగ్ ఉందంటూ సెలవు ఇవ్వకపోయాడు. పోనీ ఆదివారం వెళదాం అంటే, ఆ రోజే మంచిది. .. టెలిగ్రామ్ ఇచ్చానుగా నాగయ్యగారు వస్తారే స్టేషన్‌కి. నువ్వు నిశ్చింతగ వెళ్ళొచ్చు. వెళ్ళగా వెంటనే ఉత్తరం రాయటం మరిచిపోకే!" రమణ అనునయంగా చెప్పాడు, ఆఖరి మాటలను.

"అలానే రాస్తా. అనుకున్నట్టు వారానికో ఉత్తరం రాస్తారుగా. నేను లేనని తిండి విషయంలో అశ్రద్ధ చేయకండి. వేళకు హోటల్ కెళ్ళి భోజనం చేయండి. భోజనం సరీ బాగుండక పోతే రాయండి పురుడు కాగానే వచ్చేస్తాను. అయినా కాన్పుకి పుట్టింటి కెళ్ళనంటే వినక పోతిరి!" కంఠం గద్గదికం కాగా అలివేణి బరువుగా పలికింది ఈ మాటల్ని.

గార్డు విజిలేసి పచ్చజెండా వూపటంతో కూత వేసుకుంటూ సాగింది ట్రెయిన్—తన లోని వాళ్ళకు వీడ్కోలు చెబుతున్న ప్లాటు ఫామ్ మీది వాళ్ళ నించి కర్కశంగా విడదీస్తూ.

అలివేణి కళ్ళను పలుచగా నీటి పొర కమ్మేసింది. కాపురం పెట్టాక ఇదే మొదటి ఎడబాటు. నీరసంగా చెయ్యూపింది.

ఆమె కనిపించేంతవరకూ చెయ్యూపుతూనే ఉన్న

రమణ, ట్రైయిన్ కను మరుగవడంతో చిన్నగా నిట్టూర్చి, స్టేషన్ గేటు వేపు నడిచాడు.

అలివేణి పురిటి కని పుట్టింటికి వెళ్ళి పది రోజులయింది. రమణ భారంగా గడిపాడీ పది రోజులూ.

అలివేణి చేసే రుచికరమైన వంటకాలకు అలవాటు పడిన అతని నోరు, హోటల్లో పదార్థాలు తినడానికి మొరాయిస్తోంది. ఆడిటింగ్ వల్ల ఆఫీసులో పని భారం ఎక్కువవడంతో, వాటి రుచి పట్టించుకోకుండా ఎలా ఉన్నా తినగలుగుతున్నాడు, ఆకలి గంటలను చల్లార్చటానికి. అరిటి సరకూ ఆఫీసులోనే ఉండి, అదయ్యాక హోటల్ మెతుకులు కతికి ఇంటికి చేరుతున్నాడు.

నిద్రించడానికి మంచం మీద వాలాక ఎదురవుతుంది అసలు సమస్య! అలివేణితో గడిపిన తియ్యటి రాత్రులు గుర్తుకు రాసాగినాయి. ఎంత ఆప్యాయంగా గడిపారు! అనుదినపు ఆ మలుపు చూపులో, కొత్త అందాలను అన్వేషిస్తూ కాలాన్నే మరిచే వారు. కాపురం పెట్టాక ఒకరిని విడిచి ఒకరు ఉండటం ఇదే మొదటిసారి! శరీరంలో తియ్యటి బాధ చెలరేగి మనసు గందరగోళం అవుతూంది. ఆ అనుభూతుల జ్ఞాపకాల నుంచి మనసు మళ్ళించి, ఏదేదో ఆలోచించబోయినా, కొసకి అటు వేపే మళ్ళుతూంది పాడు మనసు!

ఆ అవస్థ భరించలేక పదింటి వరకూ ఏవైనా వ్యాసకాలతో కాలక్షేపం చేయ దలిచాడు రమణ. ఆఫీసయ్యాక తన కొలీగ్స్ కొందరు ఆడే పేకాటలో పాల్గొనవచ్చు. వాళ్ళు పందెం పెట్టిలతో మెంబరు కావచ్చు.

కానీ అది ఇష్టం లేదు తనకి. కాలక్షేపానికి మొదలు పెట్టిందే చివరికి వ్యసనమై కూర్చుంటుంది. అలాంటి వ్యసనా న్నయినా వదిలించుకునే పట్టుదల, ఆత్మ సంయమనం తన కుంది.

తన కా సంకల్ప బల ముండని కాలక్షేపాన్ని వ్యసనంగా మార్చుకుని తరవాత మానటానికి అవస్థ పడటం. ఇదంతా దేనికి?

అవిగాక మరే వ్యాపకాలు లేవా? ఉన్నాయ్. పుస్తకాలు చదవచ్చు, సినిమాలు చూడొచ్చు!

చివరికి కాలక్షేపం చెయటానికి ఈ రెండు వ్యాపకాల్నీ ఎన్నుకున్నాడు రమణ. అద్దె కిచ్చే షాపులో రోజుకో పుస్తకం తీసుకునే వాడు. మనసు దాని మీద లగ్నం చేసి చదువుతుంటే దానంతట అదే వచ్చి వాలేది నిద్ర. నాలుగు రోజుల కొక సినిమా చూసేవాడు.

* * * *


ఒక రోజలా రమణ మొదటి ఆట సినిమా చూసి హాలు బయటికి నడుస్తుండగా—

"హాయ్ రమణా!" వెనక నుంచి వినిపించిందో పిలుపు!

ఆగి, వెను దిరిగి చూసిన అతను, తనను పిలిచిన వ్యక్తిని దగ్గిరికి వచ్చాక కాని గుర్తు పట్టలేక పోయాడు.

ఆమె విరూప! డిగ్రీ చదువుతుండగా తన క్లాస్ మేట్!

మెరిట్ స్టూడెంట్, అందగాడు కావడంతో ఎంతోమందితోపాటు తను నచ్చుమానించిన వారిలో ఒకర్తె.




"గుర్తు పట్టలేదా?" నవ్వింది విరూప.

లైట్ల వెలుతుర్లో అప్సరసలా అగుపిస్తున్న ఆమె హిదినుంచి చూపుల్ని మరల్చి "అదేం లేదు. గుర్తు పట్టాను" అంటూ నవ్వాడు రమణ.

వెనకాల వస్తున్న జనానికి తాము అడ్డుగా ఉన్నట్టు గుర్తించి, ఒక పక్కకు వెళ్ళి నిలుచున్నారు.

"ఆ! ఎక్కడ ఉంటున్నావ్? విశేషా లేమిటి? జీవితంలో సెటిల్ అయిపోయావా?" అదే నవ్వు పెదాల పై నర్తిస్తుండగా అడిగింది విరూప.

ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజి వీధిమొగలో ఉన్న ఇంట్లో ఉంటున్నానని చెప్పి, తను చేస్తున్న ఉద్యోగం, అలివేణితో జరిగిన వివాహం గురించి చెప్పాడు రమణ.

"వాటె సర్‌ప్రైజు!" ఇంగ్లీషులో ఆశ్చర్యపోయి. "మా అక్కా వాళ్ళుండేదీ ఆ వీధి లోనే! మీ ఇంటికి నాలు గయిదు ఇళ్ళు అవతల. ఫెయిలైన ఓయ్యేని పయిదాల వారీగా పాసవుతూ మొన్న మార్చికి పూర్తి చేయగలిగాను. ఇక ఉద్యోగాల వేటలో పడి, రేపో ఇంటర్‌వ్యూకి హాజరవటానికి వచ్చాను. అరె! సిటీ బస్ కదలుతున్నట్టుంది, పద!" అన్నది.

వడివడిగా నడిచి బస్ ఎక్కారిద్దరూ.

విరూప వారించినా, టికెట్లకి తనే డబ్బు లిచ్చాడు రమణ.

రమామహల్ దగ్గిర బస్ దిగి, పక్క వీధిలోకి నడిచారు. రమణ ఇంటి దగ్గిరి కొచ్చాక, అతను తమ ఇంటి తాళం తీస్తుంటే అడిగింది విరూప.

"అదేమిటి? మీ శ్రీమతి లేదా?"

"లేదు. పురిటికి పుట్టింటికి వెళ్ళింది".

"అప్పుడే తండ్రివి కాబోతున్నా వన్నమాట. గుడ్ ప్రోగ్రెస్!" నవ్వుతూ అంది.

రమణ కా మాట వెకిలిగా తోచి నవ్వలేక పోయాడు.

"అయితే మీ శ్రీమతిని చూసే భాగ్యం లేదన్న మాట!" దిగాలుగా అంది విరూప.

"లేనట్టే!"

తాళం తీసేసి, లోని కెళ్ళి స్విచ్ నొక్కి లైటు వేశాడు. గుమ్మం దగ్గిరే నిలుచుని ఉన్న విరూపను చూసి అడిగాడు.

"మీ అక్కగా రింటివరకూ తోడు రానా?"

"నే నంత పిరికిదాన్నా! ఏం లేదు, కాసిని మంచి నీళ్ళు కావాలి."

ఆమె ప్రవర్తన విచిత్రంగా తోచింది రమణకి. అదేమిటి? నాలుగిళ్ళ అవతలేగా ఆమె బంధువుల ఇల్లు. విచిత్రం కాకపోతే మంచినీళ్ళు ఇక్కడ తాగటమేమిటి?

అదే అన్నాడు.

అవాక్కగా నవ్వింది విరూప.

"పిచ్చోడా! లేకపోతే ఏమిటి? ఆఫ్టరాల్ మంచినీళ్ళు ఇవ్వటానికి ఇన్ని ప్రశ్న లేస్తావా? ఫార్మాలిటీ కైనా ఆహ్వానించి ఇవ్వవే!" దబాయిస్తున్నట్టుగా అంది. "అయినా ఇప్పుడు ఇంటి కెళ్ళిన వెంటనే నిద్ర పట్టదు నాకు. పక్క మీద నిద్ర పట్టక పొర్లుతూ ఉండే బదులు, నీతో కాసేపు కబుర్లాడి పోతాను" అంటూ చొరవగా లోని కొచ్చేసింది విరూప.

ఆమె ప్రవర్తన లోని చొరవ తను ఎరిగిందే! ఆమె విశృంఖలంగా ఉన్నాడు కాని ప్రత్యక్షంగా చూడలేదు. డ్రాయింగ్ రూమ్‌లో కుర్చీ చూపి కూర్చోమని ఆమెకు చెప్పి, పడక గదిలోంచి వంట గదిలో కెళ్ళాడు రమణ, మంచినీళ్ళు తేవటానికి.

మంచినీళ్ళ గ్లాసు అందిస్తుంటే చేతికి తగిలిన ఆమె వేళ్ళు ఆమె కావాలని చేసిన పనిగా తోచిం దతనికి.

"పెళ్ళవుకువేటప్పటికి, ఇప్పటికి నీలో ఏం మార్పు లేదన్నమాట!" మంచినీళ్ళు తాగేసి, గ్లాసు కుర్చీ పక్కన పెడుతూ అంది విరూప.

"ఏం?"

"నువ్వింకా స్నానానికి విడాకు లివ్వలేదు. దాన్ని ఆశ్రయించుకునే కూర్చున్నావ్!"

అర్థం కాలేదు రమణకి. ఆ భావం వ్యక్తమయేలా పెట్టాడు ముఖం.

"అది రకట్లా నేనుస్వంతగా మాట్లాడుంలేద." చెప్పింది విరూప.

రమణ చిరునవ్వు నవ్వి పూరుకున్నాడు.

నిజమే! తనకు ఎక్కువగా మాట్లాడటం

శ్రీ కృష్ణవరప్రసాద్




ఇష్టపడుండదు. దానికి కారణం మాట్లాడలేకపోవటం కాదు. ఎదుటి వాళ్ళ మాటలు వింటుంటే అందులో ఎంతో కొంత తెలుసుకో దగినది ఉంటుంది. తను మాట్లాడితే అందులో కొత్తగా తెలుసుకో గలిగిన దేమీ ఉండదు, అంతా తెలిసిందే ఉంటుంది కాబట్టి ఈ కారణం చేతే తను మాట్లాడే అవకాశం పూర్తిగా ఎదుటి వాళ్ళకు ఇచ్చేస్తాడు.

అతని ఆలోచనలను చెదర గొట్టింది విరూప కంఠం. "సరే నేనే మాట్లాడతానులే! మాట్లాడటం నాకు వ్యసనం కూడ!"

తన అభిమాన రచయితల గురించి మొదలెట్టి లండన్‌లో నేడు సర్వ సాధారణమై పోయిన యువతీ, యువకుల ఫ్రీసెక్స్ గురించి మాట్లాడ్డంలో కొచ్చింది విరూప.

విధి లేక ఆమె చెప్పే కబుర్లను వింటూ కూర్చు న్నాడు రమణ.

ప్రవాహంలా సాగిపోతున్న విరూప ప్రసంగం చివరికి అంతకు ముందు చూసిన సినిమా వేపు మళ్ళింది.

సెక్స్‌వేవ్‌లో నవ్విన మళయాళ సినిమా తెలుసు. సెన్సేషన్ అది! అందులోని సెక్సు సీన్ల గురించి విరూప నిర్లజ్జగా డిస్కస్ చేస్తుంటే, అవి గుర్తొచ్చి రమణకి రక్తం పురకలు వేస్తోంది. వంట్లోంచి వేడి ఆవిర్లు వెలువడ సాగాయి.

విరూప ఏదో సీన్ గురించి చెబుతూ జోక్ చేసి విరగబడి ఒళ్ళంతా కదిలేలా నవ్వసాగింది. ఆ జోక్‌కి చిన్నగా నవ్వుతూన్న రమణ చూపులు పైట జారిన ఆమె వక్షస్థలం మీద ఒక క్షణం నిలిచి, జారుతున్న పైటతో పాటు కిందికి జారసాగినాయి.

నిగ్రహించుకోలేని ఉద్రేకంతో చటుక్కున కుర్చీ లోంచి లేచాడు రమణ. విరూపను భుజాలు పట్టుకు లేపి, గట్టిగా ఆమెను చుట్టి వేశాడు. విరూపకూడా ఆవేశంగా అతన్ని హత్తుకు పోయి, ఆపకుండా అతని ఛాతీ మీద తల ఆన్చింది. ఆమె ముఖం మీద ముద్దుల వర్షం కురిపిస్తూ, గోడ వేపు చూసిన రమణ స్టన్ అయిపోయాడు.

విరూప వెనకాల గోడకి కొట్టబడిన మేకుకి తగిలించబడి ఉంది. తన పెళ్ళి ఫోటో. అందులో అమాయకంగా తన వంక చూస్తూ నవ్వుతూంది అలివేణి. ఆమె కళ్ళలో తన మీద ఎంత ప్రేమ! తన పట్ల ఎంత నమ్మకం!

తన కాబోయే భార్య పవిత్రంగా ఉండాలన్న ఆశయంతో, తనుకూడా పెళ్ళికి ముందు ఎవరితోనూ శారీరక సుఖం పంచుకోలేదు. కానీ ఇప్పుడేం చేస్తున్నాడు? క్షణికమైన కోరికకులొంగి ఆమెకు అన్యాయం చేస్తున్నాడు. ఒక వేళ ఇలాంటి కోరికనే తనలా తన భార్య మరొకరి కో తీర్చుకుంటే?

అదెంతవరకూ సహించగలడు తను? ఛీ, ఛీ! ఆ వూహే భరించ లేకపోతున్నాడు. తన భార్య పవిత్రంగా ఉండాలని ఆశించే తనకి అలా పవిత్రంగా ఉండవలసిన అవసరం లేదా?'

తన చుట్టూ బిగిసిన రమణ చేతులు సడలి పోతుంటే అర్థంకాక అతని ముఖం వంక విస్తుపోయి చూసింది విరూప. *